# 1

# సింహాసనాన్ని అడ్డగించు ఏడు శత్రువులు

- క్రొత్త పాస్టరు గారు మొదటి వార ఆరాధనకు తన యొద్ద వున్న లిస్ట్ ప్రకారం అందరిని దర్శించి సంఘమునకు రమ్మని ఆహ్వానించెను.

- కానీ ఆదివార ఆరాధనలో ఒక్కరు కూడా రాకపోవటం తనను ఆశ్చర్యపరచింది.

- సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి సంఘస్థుడిని దర్శించి మన సంఘము మరణించింది కనుక దానిని మన సంప్రదాయం ప్రకారం ఆదివారం భూస్థాపన చేయుటకు అందరూ తరలి రండి అని ఆహ్వానించగా చర్చి మనుషులతో నిండి పోయింది.

- పాస్టర్ స్టేజి ముందు మూసివేసి వున్న ఒక  సమాధి పెట్టెను పెట్టి, మరణం గురించి కొన్ని మాటలు చెప్పిన తరువాత సభ్యులంతా చివరి చూపుగా చనిపోయిన సంఘమును చూడ మని ఆహ్వానించి, సమాధి పెట్టెను తెరచెను.

- పాస్టరు గారు పెట్టెలో ఏమిపెట్టారో అన్న ఆతురతతో వచ్చి తొంగి చూచిన ప్రతిఒక్కరు సిగ్గుతో వెళ్లిపోయారు.

- కారణం పాస్టరుగారు ఎటునుంచి చుసిన చూచిన వారి ముఖం కనపడే రీతిలో దానిలో అనేక అద్దాలను అమర్చాడు.

Rev 3:21

నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.

వాక్యంలో క్రైస్తవులు జయించవలసినవి ఎన్నో వున్నాయి.

1. మొదటిగా ప్రాచీన స్వభావము, 2.లోకమును, 3.సాతానును.

* ఈ సమయంలో సింహాసనమునకు అడ్డు తగులుచున్న ఏడు శత్రువుల గురించి పరిశీలిద్దాము.

ద్వితియో 7:1 - 2

1. నీవు స్వాధీనపరచుకొనబోవు దేశములోనికి నీ దేవు డైన యెహోవా నిన్ను చేర్చి బహు జనములను, అనగా సంఖ్యకును బలమునకును నిన్ను మించిన హిత్తీయులు గిర్గాషీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను ఏడు జనములను నీ యెదుటనుండి వెళ్లగొట్టిన తరువాత

2. నీ దేవుడైన యెహోవా వారిని నీ కప్పగించునప్పుడు నీవు వారిని హతము చేయవలెను, వారిని నిర్మూలము చేయవలెను. వారితో నిబంధన చేసికొనకూడదు , వారిని కరుణింప కూడదు,

- ✓ దేవునికి అసహ్యమైన ఈ ఏడు జనములు విశ్వసియొక్క జీవితంలోని ఏడు శరీరకార్యములకు సాదృశ్యము.
- ✓ ఇవే సామెతలు 6 లోని దేవునికి హేయమైన ఏడు శరీర కార్యములు.
- ✓ సాతాను హృదయములో వున్నవి  కూడా ఈ ఏడు హేయమైనవే.
- ✓ వేషధారి హృదయంలో వున్నవికూడా ఈ ఏడు విషయములే. ( సామెతలు 26 : 24 - 25 ) వేషధారి అబద్ధముతో నిండి ఈ ఏడు శత్రువులను పోషించును.

## సర్కస్లో గొరిల్లా ఉద్యోగి వేషం.

- ✓ దేవుని ప్రజలు విశ్రాంతిలోనికి వెళ్ళుటకు అడ్డునిలిచిన ఈ ఏడు రాజ్యములు మన హృదయములో దేవుని రాజ్య స్థాపన జరుగుటకు అడ్డుతగులు చున్న శరీరకార్యములు.
- ✓ శత్రువును హతము చేయనిదే రాజ్య స్థాపన జరుగదు.

Pro 25:5

రాజు ఎదుటనుండి దుష్టులను తొలగించినయెడల అతని సింహాసనము నీతివలన స్థిరపరచబడును.

“దేవుడు మన సంఘములను మరియు మన వ్యక్తిగత జీవితాలను దేవుడు సంపూర్ణముగా పరిపాలించాలంటే, ఈ శత్రువుల పరిపాలనను హతము చేయవలెను.”

Pro 6:16 - 19

యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు ఏడును ఆయనకు హేయములు

17 అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును

18 దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును

19 లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.

1. హిత్తీయులు - అహంకారదృష్టి
2. గిర్గాషీయులు - కల్లలాడు నాలుక
3. అమోరీయులు - నిరపరాధులను చంపు చేతులు
4. కనానీయులు - దుర్యోచనలు యోచించు హృదయము
5. పెరిజ్జీయులు - కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు
6. హివ్వీయులు - లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు
7. యెబూసీయులు - అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును

- ✓ పరీక్షించ బడిన జనమును సిద్ద పరచుటకు యుద్ధము నేర్పుటకు శత్రువును ఉండనిచ్చెను.

- ✓ కనాను అనగా దేవుని వాగ్దాన భూమి , ఐగుప్తు బానిసత్వం నుంచి రక్షించబడిన వారు నివసించుచున్న దేవుని రాజము , ఈ వాగ్దాన భూమిలో దేవుడు యుద్ధము నేర్పుటకు ఉంచిన శత్రువులు.

న్యాయాధి 3:1 - 2

ఇశ్రాయేలీయులకును కనానీయులకును జరిగినయుద్ధము లన్నిటిని చూడనివారందరిని శోధించి

2 ఇశ్రాయేలీయుల తరతరములవారికి , అనగా పూర్వము ఆ యుద్ధములను ఏ మాత్రమును చూడనివారికి యుద్ధముచేయ నేర్పునట్లు యెహోవా ఉండనిచ్చిన జనములు ఇవి.

న్యాయాధి 3: 5 - 6

5 కాబట్టి ఇశ్రాయేలీయులు, కనానీయులు హిత్తీయులు అమోరీయులు

6 పెరిజ్జీయులు హివ్వీయులు ఎబూసీయులను జనులమధ్య నివసించుచు వారి కుమార్తెలను పెండ్లిచేసికొనుచు, వారి కుమారులకు తమ కుమార్తెల నిచ్చుచు , వారి దేవతలను పూజించుచు వచ్చిరి.

## ఈ ఏడు శరీరకార్యములను హృదయములో కలిగివున్న వాడు వేషధారి.

Pro 26:23 – 25

23 చెడు హృదయమును ప్రేమగల మాటలాడు పెదవులును కలిగియుండుట మంటి పెంకుమీది
వెండి పూతతో సమానము.
24 పగవాడు పెదవులతో మాయలు చేసి అంతరంగములో కపటము దాచుకొనును.
25 వాడు దయగా మాటలాడినప్పుడు వాని మాట నమ్మకుము వాని హృదయములో ఏడు
హేయవిషయములు కలవు.

- ✓ అనగా తన మాటలకు తన హృదయ స్థితికి సంబంధము లేదు అని అర్ధము.

1. యూదా ఇస్కరియోతు ప్రభువు పాదాల వద్ద వాక్యము నేర్చుకున్నాడు.
2. దయ్యములు వెళ్ళ గొట్టుటకు , రోగులను స్వస్థ పరచుటకు అధికారమును కలిగి వున్నాడు.
3. డబ్బు సంచి తన వద్ద వున్నది , దేవుని కాళ్ళ వద్ద వున్నాను డబ్బును ఆరాధించుటను చూడవచ్చు.

- ఈలోక సంభందమైన సిరి సంపదలకు సృష్టికర్తను అమ్మిన యూదా నేనా ప్రభు అంటూ ప్రభువును చేరాడు.

Mat 26:25

ఆయనను అప్పగించిన యూదా బోధకుడా, నేనా? అని అడుగగా ఆయన నీవన్నట్టే అనెను.

- ముద్దుతో సృష్టికర్తను అప్పగించిన వేషధారి యూదా

Mat 26:49

వెంటనే యేసు నొద్దకు వచ్చిబోధకుడా, నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దు పెట్టుకొనెను.

# సాతాను యొక్క హృదయ స్థితి

8

యెషయా 14 : 12 - 15

1 . నేను ఆకాశమున కెక్కిపోయెదను

2 . దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును.

3 . ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును.

4 . మేఘమండలముమీది కెక్కుదును.

5 . మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును.

❖ సాతాను నేలమీదకు పడవేయక మునుపు వాడు దేవునితో ఉండెను

❖ దేవునికి స్తుతులర్పిస్తుండెను

❖ పరలోకములులో అందముగా ఉండెను

❖ కానీ తన హృదయములో దేవునికంటే హెచ్చయిన స్థానమును పొందుకోవలెనని తలంచెను.

# హృదయము గురించి బైబిల్లో

1 . హృదయము గురించి బైబిల్లో ఏడు వందలకు పైగా ప్రస్తావించుట జరిగింది.

౨ . హృదయము అనగా మన శరీరంలోని అవయవాలకు రక్తము పంపునది కాదు

అది మన ప్రాణమునకు కేంద్రమై యున్నది.

3 . యేసయ్య అనేక సార్లు హృదయమును గూర్చి ప్రస్తావించారు.

4 . Mat 5:8

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

5 . Mat 6:21

నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును.

6 . Mat 15:18 - 19

18 నోటనుండి బయటికి వచ్చునవి హృదయములో నుండి వచ్చును; ఇవే మనుష్యుని

అపవిత్రపరచునవని మీరు గ్రహింపరా?

19 దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు

అబద్ధసాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును.

దావీదు కుటుంబంలో ఈ ఏడు హేయమైనవి చూడవచ్చును

- దావీదు మెడపైనుంచి దుర్యాలోచనతో పరాయి స్త్రీ ని మోహించెను
- దావీదు అహంకార దృష్టితో ఆ స్త్రీని తనయొద్దకు పిలిపించెను
- దావీదు నిరపరాధియైన ఊరియాను చంపించెను
- దావీదు ఒక్క మాటలో చెప్పాలంటే ఒక గొప్ప వేషధారిగా నిలిచెను.

కానీ మారు మనస్సు పొందుకొనిన దావీదు తన హృదయములో ఏకత్వమును కోరుకొనెను.

కీర్తనలు 86:11

యెహోవా, నేను నీ సత్యము ననుసరించి నడచు కొనునట్లు నీ మార్గమును నాకు బోధింపుము. నీ నామమునకు భయపడునట్లు నా హృదయమునకు ఏకదృష్టి కలుగజేయుము.

- ✓ మన హృదయములో ఏక ద్రుష్టి కావలి..

విభజించబడిన హృదయము కలిగివుండుట ప్రమాదకరము.

1. సొలొమోను ఇశ్రాయేలు అంతటిలో జ్ఞానవంతుడై ఉండెను, మూడు వేలకు పైగా సామెతలు రచించినను, వాటిలో ఒక్కటి కూడా పాటించక, స్త్రీ లోలుడై, అన్య దేవతలకు మ్రొక్కి భ్రష్టుడైపోయెను.

2. సంసోను కండలు తిరిగిన బలమును కలిగివున్నాను తన హృదయమందు స్త్రీలోలుడై ఉండెను.

3. యూద ఇస్కరియోతు సృష్టికర్త పాదాల వద్ద వాక్యముని విని, అద్భుత శక్తిని కలిగినను తన హృదయమందు వెండిని ఆరాధించువానిగా ఉండెను.

మంచి ఫలమును ఫలించు హృదయం దేవుని కలిగి వున్నా ఏదెను తోటకు సాదృశ్యము.

జయించువారికి  దేవుడిచ్చు గొప్ప ఆధిక్యత ఆయనతో కలిసి సింహాసనమునందు కూర్చోవటమే.

ప్రకటన 3:21

ప్రకటన 3:21

నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.

- ✓ పరలోకములో కొందరు దేవునికి దూరముగాను కొందరు దేవునికి దగ్గరగాను వున్నారు ఆయన  సింహాసనము సీయోను పర్వతముపై వున్నది.

Rev 7:9  vs Rev 14:1-2

- ✓ ఆ సీయోను పర్వతముపై గొర్రెపిల్లతో వున్న 144,000 కొన్ని గొప్ప లక్షణాలను కలిగి వున్నారు .

Psa 15:1 - 5

యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగిన వాడెవడు?

౨ యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకువాడే.

3 అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు తన పొరుగువానిమీద నింద మోపడు

4 అతని దృష్టికి నీచుడు అసహ్యుడు అతడు యెహోవాయందు భయభక్తులు గలవారినిసన్మానించును అతడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు.

5 తన ద్రవ్యము వడ్డికియ్యడు నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడు ఈ ప్రకారము చేయువాడు ఎన్నడును కదల్చబడడు.